RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 సోమవారం 16 సెప్టెంబర్2024

Digital Edition

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మెగాస్టార్

మన సాక్షి గొంతుక డెస్క్



సీఎం రేవంత్ ఇంటికి వెళ్లి సీఎం ను కలిశారు మెగాస్టార్ చిరంజీవి .. ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టకా మొదటి సారి ఇరువురు కలుసుకున్నారు. ఇటీవల వచ్చిన వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖుల నుంటి పెద్ద మొత్తంలో విరాళాలు వస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది సెలబ్రెటీలు, ఆయా సంస్థలు విరాళాలు అందజేయగా ఈరోజు సీఎం రేవంత్ రెడ్డికి తాను ప్రకటించిన విరాళం అందజేశారు మెగాస్టార్ చిరంజీవి.సీఎం రేవంత్ ఇంటికి వెళ్లి సీఎం ను కలిశారు మెగాస్టార్ చిరంజీవి .. ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టకా మొదటి సారి ఇరువురు కలుసుకున్నారు. ఇటీవల వచ్చిన వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖుల నుంటి పెద్ద మొత్తంలో విరాళాలు వస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది సెలబ్రెటీలు, ఆయా సంస్థలు విరాళాలు అందజేయగా ఈరోజు సీఎం రేవంత్ రెడ్డికి తాను ప్రకటించిన విరాళం అందజేశారు మెగాస్టార్ చిరంజీవి. వరద బాధితుల కోసం రూ.50 లక్షలు విరాళంగా అందించారు చిరంజీవి. అలాగే రామ్ చరణ్ కూడా అదనంగా మరో రూ.50 లక్షలు సీఎం సహాయనిధికి అందజేశారు. ఈ రెండు చెక్కులను చిరంజీవి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీఎం నివాసంలో అందజేశారు.

## గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది

మన సాక్షి గొంతుక డెస్క్



ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదని, 1991లో సంస్కరణలు వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుజరాత్లోని గాంధీనగర్లో నిర్వహించిన రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ లో ఆయన మాట్లాడారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత్ ఐటీ నిపుణుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఉంటున్నారని చెప్పారు.66 గతంలో ఐటీ ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవి. ఇవాళ విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయి. 2014లో రాష్ట్రంలో సౌర, పనవ విద్యుత్ ప్రవేశపెట్టాం. విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్తితో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలి. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి.విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయి. 2014లో రాష్ట్రంలో సౌర, పనవ విద్యుత్ ప్రవేశపెట్టాం. విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్రితో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలి. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి.క్లీన్ ఎనర్జీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ను ప్రమోట్ చేయాల్సి ఉంది. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉంది. గ్రీన్ హైడ్రోజన్ హబ్ల ద్వారా నేరుగా ట్రాన్స్మిషన్ చేయాలి." అని చంద్రబాబు అన్నారు.

## విశాఖ-దుర్గ్ వందే భారత్ రైలును ప్రారంభించిన కేంద్రమంత్రి

మన సాక్షి గొంతుక డెస్క్



విశాఖ రాయపూర్ (దుర్గ్ ) వందేభారత్ రైల్ను (సోమవారం) విశాఖ రైల్వేస్టేషన్లో జెండా ఊపి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుప్రారంభించారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్గా విశాఖ %-% రాయ్పూర్ వందే భారత్ ట్రైన్ తిరగనున్నది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ%ొ% విశాఖపట్నం మీదుగా నడిచే నాల్గో వందే భారత్ రైలు ఇదని చెప్పారు. రైల్వే ద్వారా దేశంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖలో మూడు వందే భరత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో పూర్తి కెపాసిటీతో నడుస్తున్న రైల్ విశాఖ-సికింద్రాబాద్ వందే భారత్ అని అన్నారు. ఇక విశాఖ- రాయాపూర్ వందే భారత్ మూడు రాష్ట్రాల నుంచి నడుస్తోందని వివరించారు. పూర్తిగా గిరిజన ప్రాంతాల్లో నడిచే వందే భారత్ ఎక్స్ప్రెస్ ఇదని తెలిపారు. పార్వతీ పురంలో స్టాప్ ఏర్పాటు చేశామని అన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్రెడ్డి

మన సాక్షి గొంతుక డెస్క్



తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్రెడ్డి ఆవిష్కరించారు.తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీపా దాసమున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్రెడ్డి మాట్లాడారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని అని అన్నారు. "రాష్టానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మ గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు" అని తెలిపారు.త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యత తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు.బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా? "అని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం తీసుకురావడం వల్లే ఇప్పుడు మనం ప్రపంచంతో పోటీ పడగలుతున్నాం.రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా? గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా? గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు? "అని సీఎం ప్రశ్నించారు.

## జనసేన నుండి జాని మాస్టర్ సస్పెండ్

మన సాక్షి గొంతుక డెస్క్



కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్కు వరుసషాక్లు తగులుతున్నాయి. ఆయనపై అత్యాచారం కేసునమోదవ్వడంతో జనసేన పార్టీ క్రమశిక్షణ చర్యలుతీసుకుంది. జనసేన పార్టీలో జానీ మాస్టర్క్రియాశీలకంగా పనిచేస్తుండటంతో కేసు నేపథ్యంలోపార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని షేక్ జానీనిపార్టీ ఆదేశించింది. ఈమేరకు అధికారిక ప్రకటననుజనసేన విడుదల చేసింది. వేములపాటి అజయ్ పేరుతోఈ ప్రకటన విడుదలైంది. జానీ మాస్టర్పై రాయదుర్గంపోలీస్ స్టేషన్లో కేసు నమోదైన క్రమంలో పార్టీనాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఈఆదేశాలు అమలులోకి వస్తాయని ప్రకటనలోపేర్కొన్నారు.

## అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ:

మన సాక్షి గొంతుక డెస్క్



కొత్త రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం తెలిపారు.సోమవారం(సెప్టెంబర్16) జారీ చేస్తామని రాష్ట్ర ఉత్తమ్కుమారెడ్డి జలసౌధలో మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.'పదేళ్లలో నామమాత్రంగా రేషన్ కార్డులిచ్చారు. ఖరీఫ్ నుంచిన వడ్లకు క్వింటాలుకు 500 అదనంగా ఇవ్వబోతున్నాం జనవరి నుంచిన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇస్తాం. పారదర్శకంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనుకుంటున్నాం. గత ప్రభుత్వ హయాంలో 49476 రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారు. అవి కూడా బై ఎలక్షన్ ఉన్న నియోజక వర్గాల్లో మాత్రమే ఇచ్చారు. పద్ధతి ప్రకారం ఎక్కడా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో అర్హులైన అందరికి రేషన్కార్డులిస్తాం'అని తెలిపారు.

# గల్ఫ్ కార్మికుల గోస తిరేదేన్నాడు.....?

**హామీలతో సరిపెడుతున్న సర్కార్**

**ఆవేదన వ్యక్తం చేసిన ఓ గల్ఫ్ కార్మికుడి ...**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/ మల్యాల**

గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు పై వలస జీవుల ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. బోర్డు ఏర్పాటు అయితే గల్ఫ్ లొ మరణించిన కార్మికులకు కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు విదేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం దొరికే అవకాశం ఏర్పడుతుంది. గల్ఫ్ కో ఆపరేషన్ కౌన్సిల్లో ఉన్న ఆరు దేశాలలో ఉపాధి పొందుతున్న 15 లక్షల మందిపైగా తెలంగాణ కార్మికులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూత అందించడం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఇదివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. మరోవైపు గల్ఫ్ జేఏసీ ప్రతినిధుల బృంధం ఇదివరకే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎంకు వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ సర్కార్ సైతం పరిష్కారానికి సానుకూలంగా హామీ ఇచ్చినట్లు గల్ఫ్ కార్మిక సంఘాల నేతలు తెలిపారు.

## గల్ఫ్ కార్మికులంటే చిన్నచూపు ఎందుకు......?

ఉపాధి అవకాశం కోసం కన్న తల్లి, తొడబుట్టిన చెల్లి, కట్టుకున్న ఆలి, కన్న పిల్లలను వదిలి దేశాల బాట పట్టిన పలువురు కార్మికుల అక్కడికి వెళ్లాక నకిలీ వీసా ఇచ్చి మోసగించారని తెలియడం తో ఎం చేయాలో తెలియక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి లక్షల రూపాయలు ఏజెంట్లకు ఇచ్చి వెళ్లినవారు అక్కడ పని లేక, తినడానికి తిండికి లేక,తిరిగి ఇంటికి రాలేక, చేసిన అప్పుతీర్చలేక,మొఖం చూపించ లేక,మనోవేదన చెందుతున్నవారెందరో. ఇలా ఒకటి కాదు రెండు కాదు వందల కార్మికులు మోసపోయి గల్ఫ్ దేశాల్లో ఉంటున్న వారి పరిస్థితి వర్ణతీతం. కొంత మంది కార్మికులు వారి భాధ ఎవరికి చెప్పాలో ఎం చేయాలో ఎక్కడికి వెళ్తే వారి సమస్య కి పరిష్కారం లభిస్తుందో తెలియక బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఇంకొందరు అయితే తీవ్ర మనస్తపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.మంత్రిత్వ శాఖ ఎన్ఆర్ఐ, గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతున్న కేంద్ర, రాష్టం ప్రభుత్వాలు నిమ్మకు నీరేతనట్లు వ్యవరించం వల్ల గల్ఫ్ కార్మికులు కేవలం మా కుటుంబాలను ఓటు బ్యాంకు గా వాడుకున్నారు తప్ప మా కార్మికులకు భరోసా ను ఇచ్చే వారే లేరని గల్ఫ్ కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మల్యాల మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి /మల్యాల**




మల్యాల మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర నిర్వహించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణపతులను ట్రాక్టర్లో ఎక్కించేటప్పుడు గానీ గణపతులు నీటిలో నిమజ్జనం చేసేటప్పుడు గానీ ప్రక్కన గానీ, ముందుగానీ ఎవరు లేకుండా చూసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకొని నీటిలో నిమజ్జనంచేయగలరని, శోభయాత్రలో డీజేలు అనుమతి లేదు , మద్యం తాగి శోభయాత్ర నిర్వహించరాదు ఎంతో నిష్టగా భక్తిశ్రద్ధలతో ఇన్ని రోజులు పూజలు నిర్వహించుకున్నాము, అదే తరహాలో నిమజ్జనం కూడా నిర్వహించుకోవాలని తగు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోగలరని, ఎలాంటి గొడవలు పడకుండా శాంతియుతంగా నిమజ్జనం చేసి పోలీసువారికి సహకరించగలరని ఎస్,ఐ నరేష్ కుమార్ కోరారు.

# బాల గణనాథుడిని దర్శించుకున్న చెన్నూరు మండల

## యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జాడి రాజేందర్

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 16. (చెన్నూర్)**



చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామం ఎస్బిఐ బ్యాంకు దగ్గర నవరాత్రోత్సవాల్లో భాగంగా బాల గణేష్ మండలి కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ బాల గణేష్ ని దర్శించుకున్న చెన్నూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ జాడి రాజేందర్, విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, చెన్నూరు నియోజవర్గ ప్రజలు, ప్రజలందరినీ అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో చూడాలని ప్రార్థించారు. నవరాత్రోత్సవాలను శాంతియుత, వాతావరణం లో నిర్వహించుకోవాలని, ఆయన కమిటీ వాళ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పూజారి కమలాకర్, రవిచందర్, ప్రవీణ్, రోకోధర్, రాజేష్, హర్ష, విఙ్ణవ్, మయూన్, శ్రవణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించండి.రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్ర నగర్/,సెప్టెంబర్ 16 (మన సాక్షి గొంతుక )**



వినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచిస్తున్నారు. ముఖ్యంగా నిమజ్జనానికి వెళ్లేవారు చెరువు లోపలికి వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. పోలీసుల సూచనలు పాటించాలని స్పష్టం చేస్తున్నారు. చెరువులల్లో అధికారులు సూచించిన చోట మాత్రమే నిమజ్జనం చేయాలని స్పష్టం చేస్తున్నారు. ఊరెగింపు సమయంలో విగ్రహం వెల్లే దారిలో విద్యుత్ తీగలు తగలకుండా సంబందిత శాఖల సమన్వయంతో చూసుకోవాలన్నారు. చిన్న పిల్లలు నిమర్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు,పెద్దల పర్యవేక్షణలో ఉండేలా చూసుకోవాలని అన్నారు.పారిశుద్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరచాలని సిబ్బంది నీ ఆదేశించారు.

# శ్రీకాకుళం జిల్లా కళాకారుల పింఛన్

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి





**మన సాక్షి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**

శ్రీకాకుళం జిల్లా సంబంధించిన కళాకారుల తెలంగాణ నివసిస్తున్న ఎంతోమంది కళాకారులకు గవర్నమెంట్ న్యాయం చేయాలి ఎంతోమంది కళాకారు నాట్య రంగంలో రామాయణ నాటకంలో ఎంతో ప్రతిభ చూపిస్తున్న నాటక రంగంలో కళాకారులను ఆర్థిక స్థితిగతులు కళాకారులు లేకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు నాట్యమండలి చైర్మన్ స్పందించి శ్రీకాకుళం జిల్లా నాటక కమిటీ సభ్యులు గుర్తించి వెంటనే గవర్నమెంట్ స్పందించి పింఛను వచ్చేటట్టు చర్యలు తీసుకోవాల్సిందిగా కమిటీ సభ్యులు గవర్నమెంట్ కి విన్నవించడం జరుగుతుందినాటక సంఘ కమిటీ సభ్యులు , భూ రాడ వెంకట్రావు కాంతారావు ప్రసాద్ నీలాచారం మోహన్ తదితరులు కమిటీ సభ్యులు ఉన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

**సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండల కేంద్రం చౌరస్తాలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జనగామ పట్టణంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు ,సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ, వెట్టిచారి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ పోరాట వీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసం సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు, ఈ బహిరంగ సభకు రాజస్థాన్ రాష్టం షికార్ ఎంపీ కామ్రేడ్ అమ్రా రామ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, గంగరబోయిన సమ్మయ్య, ఏళ్ల బుచ్చిరెడ్డి, ఎర్ర కనకయ్య, ఎండి పాషా, ఏనుగుల రాములు, సిద్ధిరాములు, వెంకటయ్య, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# లలితమ్మ మృతదేహానికి నివాళులర్పించిన

## పెరికసంఘం నాయకులు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**




జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా పెరికకుల అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ మాతృమూర్తి లలితమ్మ వయసు 75 అకస్మాత్తుగా ఆదివారం సాయంత్రం మరణించడంతో సోమవారం వారి భౌతిక కాయానికి రాష్ట్ర పెరిక కల వర్కింగ్ ప్రెసిడెంట్ వలిశెట్టి సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులులు, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ ఓదారిస్తు ధైర్యాన్ని చెప్పారు. అలాగే చరవాణిలో సైతం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య, రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గీత విజయ్ కుమారులు ఆయనకు మనో ధైర్యాన్ని ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, లక్కర్స్ ప్రభాకర్ వర్మ,, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు మంచాల వెంకటయ్య, పట్టణ పరపతి సంఘం అధ్యక్షులు లెంకల కరుణాకర్, సందెల దుర్గ ప్రసాద్, కోన కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు తలనీలాల

## ప్రొగుచేసుకొనుటకు బహిరంగ వేలం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/మల్యాల**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన తల నీలాలు ప్రోగుచేసుకునే హక్కును పొందేందుకు కాల పరిమితి 1-08-2024 నుండి 31-07-2025 వరకు గల టెండర్ ను సిల్డ్ కం బహిరంగ వేలము హైదరాబాదులోని దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కార్యాలయంలో 30-09-2024 సోమవారం రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు నిర్వహించబడును అని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామకృష్ణారావు తెలిపారు.

# చెల్లని నాణేలు దానం, గాంధీ..!

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి సంజయ్ కెపి వివేకానంద తో కలిసి మీడియా సమావేశం**



**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

చెల్లని రూపాయి నాణేనికి రెండువైపులా బొమ్మలు ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్ అని వచ్చే ఉప ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతారంటూ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్ లతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వం బయటపడిందనిరాష్ట్రంలో తొమ్మిది నెలలుగా శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కాంగ్రెస్‌లో ప్రకంపణలు మొదలయ్యాయని చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అరికెపూడి గాంధీని రెచ్చగొట్టి కౌశిక్ ఇంటిపై దాడికి పురిగొల్పారన్నారు. వర్షాలతో నష్టపోయిన ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలు పర్యటించారని, ఈ సందర్భంగా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన రావడం చూసి రేవంత్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. కౌశిక్ రెడ్డి పై దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారి అని ఈ సందర్భంగా ఈ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గాలికి గెలిచారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ రావడం ఖాయమని అన్నారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన అరికెపూడి గాంధీ దానం నాగేందర్ లు చిత్తుగా ఓడిపోక తప్పదని రెండు నియోజకవర్గాల్లో పరువు పోగొట్టుకోవడం ఖాయమని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పేరిట పార్టీలు మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారంటూ విమర్శించారు.

# హం సాత్ ఫౌండేషన్,టీఎస్ మీసా ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జనగామ పట్టణ కేంద్రంలో గల ఏరియా హాస్పిటల్ లో హం సాత్ ఫౌండేషన్ టీఎస్ మీసా ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పలు గ్రామాల ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ సీఐ దామోదర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటుచేసిన హం సాత్ ఫౌండేషన్ టిఎస్ మీసా నిర్వాహకులకు,శిబిరంలో రక్తదానం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా,టీఎస్ మీసా జనగామ జిల్లా అధ్యక్షులు అంకుశవాలి,కోశాధికారి ఎండి అఫీజ్,రాష్ట్ర కోఆర్డినేటర్ తహిషిన్,రాష్ట్ర కార్యదర్శి ముస్తాయిద్దీన్,ఖలీల్ అహ్మద్,సయ్యద్ ఇంతియాజ్,ఎండి మేరాజ్ ఉర్ రెహమాన్,ఎండి సాదిక్ ఉర్ రహ్మాన్,జనగామ ఏక్ మినార్ మక్కా మసీద్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్,జామియా మజీద్ అధ్యక్షులు మసీఉర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా రోడ్లు.....

**రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**రోడ్లను బాగు చేయండి, సినియర్ న్యాయవాది కోలకాని భూమయ్య**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గంగాధర:**



మండలంలోని గర్షకుర్తి నుండి గంగాధర,ఆచంపల్లి,బోయినీపల్లి, విలాసాగర్,కాసారం,ఎటు పోదామన్న రోడ్లు అన్ని దారుల్లో గుంతలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు చొరవ తీసుకుని రోడ్లను బాగుచేయాలని సినియర్ న్యాయవాది కోలకాని భూమయ్య విజ్ఞప్తి చేశారు. రోడ్డు మొత్తం అడుగడుగునా గుంతలు పడటంతో ఏ మార్గం గుండా వెళ్లిన ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి ఉందని, మండల కేంద్రానికి వెళ్లాలన్న ,సిరిసిల్ల పోవాలన్న,కరీంనగర్ పోవాలన్న ప్రతిరోజు వెళ్లే అధికారులు,ప్రజా ప్రతినిధులు గుంతలను తప్పించుకొని పోవడం తప్ప, వరమ్మత్తులు చేసిన దాఖలు లేవు. ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు రహదారిపై తిరుగుతుంటాయి. గుంతల వద్ద ద్విచక్ర వాహనాలు పల్టీ కొడుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన గుంతల పరిస్థితి ఇంతేనా అని పలువురు వాపోతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ఇంకా పూర్తిగా దెబ్బతిని మరింత అధ్వానంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు. ప్రజాప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలని సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి గ్రేటర్ వరంగల్ కమిటీ నియామక సమావేశం

**నియామక పత్రాలు అందించిన నేషనల్ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్**



**రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గోరపూడి భాస్కరరావు, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా ఏకాంబరం చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా కోమాండ్ల శ్రీనివాస్**

హనుమకొండ (గ్రేటర్ వరంగల్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు ఉచత శ్రీకాంత్ అధ్యక్షతన పట్టణంలోని లయోల పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో గ్రేటర్ వరంగల్ కమిటీ నియామక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, నేషనల్ కన్వీనర్ రావులపల్లి కృష్ణ ప్రసాద్ (ఆర్కే ప్రసాద్) ముఖ్య అతిథులుగా హాజరు కాగా రాష్ట్ర కార్యదర్శి గూడూరు మాంచాలక్క, రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది మాదాసు మొగిలయ్య, పాక శ్రీనివాస్ యాదవ్, ఎండి సర్వర్ అహమ్మద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు సంగెం రమేష్, బస్కే నాగరాజు సమక్షంలో గ్రేటర్ వరంగల్ కమిటీ తో పాటు పలు నియామకాలను ప్రకటించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా: గోరపూడి భాస్కరరావు (వరంగల్) గ్రేటర్ వరంగల్ కమిటీఅధ్యక్షులుగా: ఏకాంబరం చిరంజీవి ఉపాధ్యక్షులుగా: బానోతు నెహ్రూ నాయ గూడూరు నరేందర్ ప్రధాన కార్యదర్శిగా: ోమాండ్ల శ్రీనివాస్అధికార ప్రతినిధిగా: గారె జయరాజ్ సంయుక్త కార్యదర్శిగా: వేల్పుల మణెమ్మవరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా: కొమ్ముల వేణు జిల్లా అధికార ప్రతినిధిగా: గుజ్జు సురేందర్జిల్లా సంయుక్త కార్యదర్శి: కనుకుంట్ల రమ్యశ్రీహనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా: నరిగె ఓదెలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా: భీమిలి అరుణగీసుకొండ మండల అధ్యక్షులుగా: హనుమకొండ చంటిబాబుతదితరులను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) చేస్తున్న రాజీలేని పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ ఏర్పడిందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను బాధ్యతల పట్ల అవగాహన కల్పించడమే సంస్థ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపిస్తూ ప్రతి అధికారికి, ప్రభుత్వ ఉద్యోగికి వృత్తిధర్మాన్ని ఉద్యోగధర్మాన్ని తెలియజేస్తామని అన్నారు. నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో ఢిల్లీ కేంద్రంగా 20 రాష్ట్రాల ప్రతినిధులతో ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ మీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన వేదికగా, ప్రశ్నించేగొంతులుగా పేదప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం ముందుండి నడుస్తున్న తెలంగాణ రాష్ట్ర కమిటీని, 33 జిల్లా కమిటీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన మహేష్, జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక రాజేంద్రప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి మడికొండ మానస, పరకాల మండల అధ్యక్షులు రత్న ప్రశాంత్, హనుమకొండ మండల అధ్యక్షులు వంగాల రాజశేఖర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు ఆవునూరి కిషోర్, దుగ్గొండి మండల అధ్యక్షులు మేరుగు రాంబాబు, కాజీపేట మండల అధ్యక్షులు పి. శ్రీధర్, న్యాయవాది అనితబాయి తదితరులు వరంగల్, హనుమకొండ జిల్లాల నుండి సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు ఏకాంబరం చిరంజీవి మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను జాతీయ రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు నిస్వార్థంగా నిజాయితీగా నిర్వర్తిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రంథాలయాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు


**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని నిరుద్యోగులు ఆదివారం వినాయక విగ్రహం వద్దకు అన్నప్రసాద స్వీకరణకు వెళ్లగా ఆ సమయంలోనే గ్రంథాలయం పైకప్పు పెచ్చులూడి పడటంతో దీంతో నిరుద్యోగులు పెచ్చులు కూలిన సమయంలో ఉంటే పెద్ద ప్రమాదం జరిగే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పట్టణ బిఆర్ఎస్ నాయకులు గ్రంథాలయాలన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. రిపేర్ కి సంబంధించి తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తన సొంత ఖర్చులతో రిపేర్ ను చెపిస్తా అని హామీ ఇవ్వటం జరిగింది అని తెలిపారు.

# 21న హైదరాబాద్ లో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు.....

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:**



బీసీలు ముందుకెళ్తేనే రాజ్యాధికారం వస్తదని పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఈనెల 21న శనివారం హైదరాబాదులో నిర్వహించనున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచారకార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి చివరికి తన ఆస్తిని భూములు కూడా తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ కి ఇచ్చిన గొప్ప మహావ్యక్తి అని ఆయన అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓట్ల కోసమే వినియోగించుకుంటున్నారని అన్నారు.. కొండ లక్ష్మణ్ బాపుజీ జీవితం పేద ప్రజలకు అంకితం అయిందని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 21న ట్యాంక్ బండి పై జలదృశ్యం వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతున్నాయని దీనికి పెద్ద ఎత్తున ప్రజలు బడుగు బలహీన వర్గాలు తరలిరావాలని ఆయన కోరారు.

మన సాక్షి గొంతుక
మంగళవారం 17 సెప్టెంబర్2024

## మునుల గుహను సందర్శించిన

## ఆలయ ఈఓ ఎం .రామకృష్ణ రావు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి / మల్యాల**

మల్యాల మండలం కొండగట్టు అంజన్న క్షేత్రం పైన నున్న మునుల గుహ ను సోమవారం ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ రావు సందర్శించారు, పూర్వం మాహా మునులు తప్పస్సు చేసుకొనే పవిత్రమైన గుహను అంజన్న దర్శనమునకు విచ్చేయు భక్తులు దర్శించుకొనేందుకు వీలుగా అభివృద్ధి చేస్తామన్నారు.అదేవిధంగా దేవాలయం లో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామిని కార్యనిర్వాహణాధికారి గారు, అర్చక బృందం దేవాలయ సిబ్బంది మరియు డోనార్ అందరూ కలిసి నిమజ్జనం చేశారు.



## సంకటి చాందిని,చిటూరు

## జయంత్ బాబు లకు ఘన సన్మానం

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

జెఎన్టీయూ హైదరాబాద్ నుండి ఎంటెక్ లో గోల్డ్ మెడలిస్ట్ గా నిలిచి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై మరియు (ఇస్రో) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కార్యదర్శి అంతరిక్ష శాఖ డా.శ్రీధర్ పనికర్ సోమనాథ్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి చాందిని,అలాగే ఎన్.ఐ.టి వరంగల్లో రింగ్ ఎల్ డబ్ల్యూ ఈ బెస్ట్ పోస్ట్ కాటన్ అథెంటికేషన్ ప్రోటోకాల్స్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అండ్ బ్లాక్ చైన్ అప్లికేషన్స్ అనే పరిశోధన గ్రంథానికి గాను డాక్టరేట్ అందుకున్న డాక్టర్ చిటూరు జయంత్ బాబు లను అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సంకటి రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేసి మెమొంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కేశపురం శ్రీశైలం,నిర్మల సుధాకర్,కంత్రి రాజు,కుల పెద్ద మనుషులు,సంఘం పెద్ద మనుషులు విద్యావంతులు యువకులు ప్రోత్సాహవంతులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

